వదిలిన వాహనాలపై అభ్యంతరాలు తెలపండి

-ఎస్పీ కోటిరెడ్డి

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి : వదలివేయబడిన క్లెయిమ్ చేయని వాహనాల పైన ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లు అయితే తెలిపాలని జిల్లా ఎస్పీ కోటి రెడ్డి పేర్కొన్నారు.వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలోని గ్రౌండ్‌లో నిల్వ చేయబడిన.పోలీస్ యాక్ట్1861 యు/ఎస్ 26 ప్రకారం ఇట్టి వాహనాలను బహిరంగ వేలం పాట నిర్వహించబడును ఈ వాహనాలలో ఏదైనా అభ్యంతరం లేదా యాజమాన్యం హోదా ఉన్న ఎవరైనా వికారాబాద్ జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ముందు దరఖాస్తును దాఖలు చేయవచ్చుని మరియు ఆరు నెలలు వ్యవదిలోపల వాహనాన్ని క్లెయిమ్ చేసుకోవచ్చు లేని పక్షంలో వాహనాలు వేలం వేయబడతాయని వాహనాల వివరాలను జిల్లా పోలీస్ సోషల్ మీడియా అకౌంట్స్ ట్విటర్,ఫేస్‌బుక్ నంద పొందు పరిస్తామని ఏమైనా వాహనాల వివరాలు అవసరం ఉన్నచో నోడల్ ఆఫీసర్ ఎంఏ రశీద్,అదనపు ఎస్పిని ఫోన్ నంబర్ 9490617955 సంప్రదించాలని సూచించారు.

ఆర్టీసీ బస్సులో ప్రయాణమే సురక్షితం : డిపో మేనేజర్ పవిత్ర

కోడంగల్, డిసెంబరు 28, ప్రభాతవార్త : ప్రయాణికులు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిచ వద్దని, ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చే ఆర్టీసి బస్సులే సురక్షితమని పరిగి ఆర్టీసి డిపో మేనేజర్ పవిత్ర అన్నారు. ప్రజల వద్దకు ఆర్టీసి కార్యక్రమంలో భాగంగా బుధవారం కోడంగల్ ఆర్టీసి బస్టాండ్‌లో పరిగి డిపో మేనేజర్ పవిత్ర ఆధ్వర్యంలో ప్రైవేట్ వాహనాలు వద్దు.. ఆర్టీసి బస్సు ముద్దు అనే నినాదంతో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా ప్రవేట్ వాహనాలలో ప్రయాణిస్తే జరిగే నష్టాలు, ఆర్టీసి బస్సులలో ప్రయాణిస్తే కలిగే లాభాలపై ప్రయాణికులకు డిజో మేనేజర్ పవిత్ర క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కొండగల్ కంట్రోలర్ పిఎన్‌రెడ్డి, పరిగి డిపో సిఆర్పీ నర్సింలు, వెంకటయ్య, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికులకు అవగాహన కల్పిస్తున్న డిపో మేనేజర్

లియోనియాలో ప్రారంభమైన బిజెపి శిక్షణా తరగతులు

-జాతీయ స్థాయిలో పార్టీ విస్తరణకు నియోజకవర్గాల ఇన్‌చార్జిలను క్షేత్రస్థాయిలో పంపటానికి బిజెపి కసరత్తులు

శామీర్‌పేట, (మేడ్చల్ జిల్లా ప్రతినిధి) డిసెంబరు 28, ప్రభాతవార్త బిజెపి జాతీయ స్థాయిలో రాజకీయ శిక్షణా తరగతులు లియోనియా రిసార్టులో బుధవారం ప్రారంభమైనాయి. శామీర్‌పేట మండలంలోని బొమ్మ రాసిపేట్ గ్రామ పరిధిలో ఉన్న లియోనియా రిసార్టులో రెండు రోజుల పాటు బిజెపి రాజకీయ శిక్షణా తరగతులు జరుగుతున్నాయి. మొదటి రోజున బుధవారం బిజెపి జాతీయ నాయకులు సునీల్‌బన్సల్ విచ్చేసి దక్షిణాధి రాష్ట్రాల పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి బిజెపి విస్తారికులకు శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇక రెండవ రోజు గురువారం వివిధ రాష్ట్రాల అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్‌చార్జిలకు, విస్తారికులకు శిక్షణా తరగతులు ఉంటాయని సమాచారం. అయితే బిజెపిని మరింత బలోపేతం చేయటానికి జాతీయ స్థాయిలో విస్తరించటానికి ఈ శిక్షణా తరగతులు కీలకం కానున్నట్లు స్పష్టం అవుతుంది. వచ్చే పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల వరకు క్షేత్ర స్థాయిలో పార్టీ కోసం పనిచేయటానికి ముఖ్య నాయకులకు విస్తారికులకు శిక్షణ ఇస్తున్నారు. రెండవ రోజు గురువారం బిజెపి జాతీయ నాయకులు బిఎల్ సంతోష్ పాల్గొంటారని పార్టీ నాయకుల నుంచి సమాచారం. ఈ శిక్షణా తరగతుల కార్యక్రమానికి బిజెపి జాతీయ,రాష్ట్ర స్థాయి కీలక నాయకులు కూడ పాల్గొననున్నట్లు పార్టీ వర్గాల నుంచి సమాచారం. రానున్న ఎన్నిక కోసం బిజెపిని సంస్థాగతంగ క్షేత్రస్థాయిలో పటిష్టం చేయటానికి బిజెపి శిక్షణా తరగతులు దోహదపడనున్నాయి. లియోనియా రిసార్టు ప్రాంగణం బిజెపి రాజకీయ శిక్షణ తరగతుల నిర్వాహణతో పార్టీ శ్రేణులతో కళకళలాడుతుంది. గురువారం బిజెపికి చెందిన పలువురు ప్రముఖ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు ఈ శిక్షణా తరగతులకు హాజరు కానున్నట్లు పార్టీ వర్గాల నుంచి సమాచారం. ఇటీవల కూడ లియోనియాలో రెండు రోజుల పాటు బిజెపి రాష్ట్ర స్థాయిలో రాజకీయ శిక్షణ తరగతులను నిర్వహించింది. అదే స్థాయిలో జాతీయ స్థాయిలో కొన్ని రాష్ట్రాల వారికి ఈ సారి బిజెపిని క్షేత్రస్థాయిలో పటిష్టం చేయటానికి పార్టీ శ్రీకారం చుట్టిందని చెప్పవచ్చు. ఈ శిక్షణా తరగతులు తెలంగాణలో బిజెపి మరింత బలపడటానికి ఉపయోగపడుతుందని పార్టీ శ్రేణులు అభిప్రాయపడుతున్నారు. తెలంగాణలో తరుచూ మేడ్చల్ జిల్లా శామీర్‌పేట సమీపంలోని లియోనియా రిసార్టులో బిజెపి రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహిం చటం ఈ ప్రాంతంలో కూడ కొంతమేరకు బిజెపి బలపడనుందని పలువురు భావిస్తున్నారు.

ఫార్మరైతులకు అండగా బిజెపి

-బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్

ఫార్మ భూ భాదితులను ఉద్దేశించి మాట్లాడుతున్న బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 28, ప్రభాతవార్త: ఫార్మలో భూములు కోల్పోతున్న బిజెపి పార్టీ అండగా ఉంటుంతని ఎమ్మెల్యే ఈటల రాజేందర్ హామి ఇచ్చారు.బుదవవారం ఫార్మ భూ భాదిత రైతులు చేస్తున్న పాదయాత్రకు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు 2022 మార్కెట్ విలువ ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.భూమే అనివార్యమైతే భూమికి బదులుగా భూమి ప్రభుత్వమే కోనుగోలు చేసి ఇవ్వాలన్నారు.ఫార్మలో భూములు కోల్పోతున్నపోతున్న గ్రామాల్లోని విద్యావంతులైన యువతకు ఉద్యోగం కల్పించాల్సిన భాద్యత ప్రభుత్వానిదే అని అన్నారు.కనిసం రైతుల అభిప్రాయాలు తెలుసుకోకుండా భయపెట్టి భూములు లాక్కొవడం దుర్మార్గమైన చర్య అని అయన తీవ్రంగ మండిపడ్డారు.కనిసం గ్రామల్లో గ్రామసభలు నిర్వహించకుండ బలవంతంగా భూములు లాక్కుంటున్నారని ఇది మంచిపద్ధతి కాదని మండిపడ్డారు.ఆయన వెంట బిజెపి జిల్లా అధ్యక్షుడు బోక్కా నర్సింహ్మారెడ్డి,బోసుపల్లి ప్రతాప్,అంజయ్య యాదవ్,కోత్త అశోక్ గౌడ్, జక్క రవీందర్‌రెడ్డి,ఎన్ను యాదగిరి రెడ్డి,పోట్టి రాములు తదితరులున్నారు.

జేసు తీరు హృదయ దేవాలయాన్ని ప్రారంభించిన మంత్రి మల్లారెడ్డి

జేసు తీరు హృదయ దేవాలయాన్ని ప్రారంభించిన మంత్రి మల్లారెడ్డి

**మేడ్చల్, డిసెంబర్ 28. ప్రభాతవార్త ఃఃః

అవుశాపూర్‌లో కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

అవుశాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆవిష్కరణ సందర్భంగా పార్టీ పతాకాన్ని ఆవిష్కరించిన ఆపార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు జంగయ్య ముదిరాజ్

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 28, ప్రభాతవార్త: ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కారించుకుని మండలంలోని అవుశాపూర్‌లో ఆపార్టీ నాయకులు బుధవారం పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు మేడబోయిన జంగయ్య ముదిరాజ్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీగా కాంగ్రెస్ దేశాభివృద్ధితో పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత కాంగ్రెస్‌కు ఉందని అన్నారు. రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకుడు కంచర్ల వెంకట్ రెడ్డి, వార్డు సభ్యురాలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ ప్రజలకు పరిశుభ్రమైన మంచినీటిని అందిచడమే లక్ష్యం

కరీంగూడ గ్రామంలో మంచినీటి పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్ కౌకుట్ల గోపాల్‌రెడ్డి

కీసర,డిసెంబరు28,ప్రభాతవార్తః గ్రామ ప్రజలకు పరిశుభ్రమైన మంచినీటిని అందించడమే తమ లక్ష్యమని సర్పంచ్ కౌకుట్ల గోపాల్‌రెడ్డి అన్నారు.బుదవారం కరీంగూడలో గ్రామ పరిధిలోని మంచినీటి కొత్త పైప్‌లైన్ పనులను రాంపల్లి నండి కరీంగూడ వరకు వేయుటకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలకు మిషన్ భగీరథ ద్వారా మంచినీటిని అందించడమే లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మాధవరెడ్డి,వార్డు సభ్యులు బొల్లి శ్రీను,అర్వపల్లి సునీత,కో ఆప్షన్ సభ్యులు కందాడి శివరాం రెడ్డి,నాయకులు అంజిరెడ్డి,కందాడి క్రిష్ణరెడ్డి,దాసరి రవీందర్‌రెడ్డి, అయిలయ్య,సింగిరెడ్డి రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత టైలరింగ్ సెంటర్ ప్రారంభించిన సర్పంచ్ మాధురి

ఉచిత టైలరింగ్,మగ్గం వర్క్ సెంటర్‌ను ప్రారంభించిన సర్పంచ్ నాయకపు మాధురి

కీసర,డిసెంబరు28,ప్రభాతవార్తః మహిళలు ఉచితంగా టైలరింగ్ నేర్చుకుని స్వయం ఉపాధి పొందాలని సర్పంచ్ నాయకపు మాధురి అన్నారు.కీసర గ్రామంలోని ప్రైమరీ స్కూల్‌లో ఎస్సీ మహిళలకు,బిసి అన్ని వర్గాల మహిళలకు ఉచిత టైలరింగ్,మగ్గం వర్క్‌లకు శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు.మొదటి బ్యాచ్‌కి 10, రెండవ బ్యాచ్‌కి 10 చొప్పున 20 కుట్టు మిషన్‌లకు పూజ చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు శీలం లలిత పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధి కొరకు నిరంతరం కృషి : సర్పంచ్ కావేరి

.అవుశాపూర్‌లో జరిగిన గ్రామ సభలో పాల్గొని మాట్లాడుతున్న సర్పంచ్ వై. కావేరి.

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 28, ప్రభాతవార్త: గ్రామాభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తున్నట్లు గ్రామ సర్పంచ్ ఏనుగు కావేరి అన్నారు. ఘట్‌కేసర్ మండలం అవుశాపూర్‌లో పాత పంచాయతీ భవనం వద్ద బుధవారం గ్రామ సభ జరిగింది. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధిపై, సమస్యలపై గ్రామస్తులు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ వై. కావేరి మాట్లాడుతూ సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నుండి అందే సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గ్రామంలోని సమస్యలను గ్రామ సభ దృష్టికి వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. గ్రామ సర్పంచ్ అధ్యక్షతన జరిగిన గ్రామ సభలో పంచాయతీ కార్యదర్శి, ఉప సర్పంచ్ ఎలుసాని అయిలయ్య యాదవ్, వార్డు సభ్యులు కె. వీరేశం, బొడిగే శ్రీనివాస్ గౌడ్, ముద్దం రాధ, అరుణ, కో ఆప్షన్ సభ్యులు నర్సింహ గౌడ్, నాయకులు వై. మచ్చేందర్ రెడ్డి, కంచర్ల వెంకట్ రెడ్డి, పి. సాయిలు, దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతుకు అండగా నిలవాల్సిన ప్రభుత్వమే రైతులను హింసిస్తుంది

-టిపిసిసి కార్యదర్శి దండెం రాంరెడ్డి

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 28, ప్రభాతవార్త: రైతులకు అండగా నిలవాల్సిన ప్రభుత్వమే రైతులను హింసిస్తుందని టిపిసిసి కార్యదర్శి దండెం రాంరెడ్డి మండిపడ్డారు.ఫార్మసిటి భాదిత రైతులు తమకు ఫార్మసిటి వద్దని నిరసనగా ఇబ్రహీంపట్నం ఆర్డిఓ కార్యాలయం వరకు చేస్తున్న పాదయాత్రకు బుదవారం టిపిసిసి కార్యదర్శి దండెం రాంరెడ్డి సంఘీబావం తెలిపారు.పాదయాత్రకు మద్దతుగా జాతీయ కిసాన్ కాంగ్రెస్ ఏపాధ్యక్షుడు మాజి ఎమ్మెల్యే కోదండ రెడ్డి పాదయాత్రలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాంరెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో రైతుల పరిస్థితి అగమ్యగోచనియంగా ఉందని,ఫార్మసిటీని వెంటనే రద్దు చేసి భూములకు రైతుబందు,రైతు భీమ కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఈఇస శేఖర్ గౌడ్,మర్రి నిరంజన్‌రెడ్డి,కొత్తకుర్మ శివకుమార్,పండల శేఖర్ గౌడ్ తదితరులున్నారు.

పార్మ భూభాదిర రైతుల పాదయాత్రలో టిపిసిసి కార్యదర్శి దండెం రాంరెడ్డి

పెద్దశంకరంపేటలో మేళాలో ప్రదర్శించిన వాటిని పరిశీలిస్తున్న దృశ్యం

పాపన్నపేటలో టిఎల్ఎం మేళాను ప్రారంభిస్తున్న ఎంపిపి చందన ప్రశాంత్‌రెడ్డి

టిఎల్ఎం మేళ విజయవంతం

రామాయంపేట, డిసెంబర్ 28, ప్రభాతవార్త : పట్టణంలో బుధవారం జరిగిన ఉపాధ్యాయుల బోధన, అభ్యాసన ఉపకరణ మేళ విజయవంతం అయినట్లు ఉపాధ్యాయ సంఘం నాయకులు తెలిపారు. మున్సిపల్ చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్ మేళాను ప్రారంభించగా, మార్కెట్ కమిటీ చైర్మన్ సరాఫ్ యాదగిరి, విహెచ్‌పి నేత పబ్బ సత్యనారాయణ పాల్గొన్నారు. మండలంలోని ప్రతి పాఠశాల నుండి ఉపాధ్యాయులు బోధనా అభ్యాసన ఉపకరణాలు తయారు చేసి మేళాలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ఒక సబ్జెక్టుకు నలుగురు చొప్పున జడ్జిలు పాల్గొని 20 బోధనోపకరణాన్ని జిల్లాస్థాయికి ఎంపిక చేసి ప్రశంసా పత్రాలు, మెమెంటోలు అందజేశారు. ముగింపు కార్యక్రమంలో ఎస్ఎల్ఎన్ మోడల్ అధికారి కె.శ్రీనివాస్ ప్రశంసా పత్రాలు, మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట జిల్లా బాలికల ఉన్నత పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సవిత, ప్రభుత్వ కళాశాల స్కూల్ ప్రధానోపాధ్యాయుడు రవీందర్, లక్ష్మాపూర్ పిజి హెచ్ఎం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు సుదర్శన మూర్తి, ఇతర సంఘాల నేతలు ఎస్టీయు అధ్యక్షుడు ఐరేని రవీందర్‌గౌడ్, సరాఫ్ ఇంద్రసేనాచారి, పిఆర్‌టియు అధ్యక్షుడు మరుపల్లి నర్సాగౌడ్, ఎల్ఎస్ సురేష్, టిపిటిఎఫ్ అధ్యక్షుడు అల్వాల రమేష్, కార్యదర్శి పి.మల్లేశం, ఆపస్ అధ్యక్షుడు మెట్టు శేఖర్, కార్యదర్శి గంభీర్‌రావు నాగేశ్వరరావు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలి: ఎంపిపి

పెద్దశంకరంపేట, డిసెంబర్ 28 ప్రభాతవార్త: ప్రతి విద్యార్థికి అర్థమయ్యేరీతిలో ఉపాధ్యాయులు విద్యా బోధన చేయాలని ఎంపీపీ జంగం శ్రీనివాస్ అన్నారు.బుధవారం పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో మండల స్థాయి బోధనాభ్యసన సామాగ్రి మేళాను నిర్వహించారు. మూడు కాంప్లెక్స్‌ల పరిధిలోని మొత్తం 39 పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు తెలుగు, గణితం, ఆంగ్లం, పరిసరాల విభాగంలో సుమారు వందకు పైగా ఎగ్జిబిట్‌లను ప్రదర్శించారు. వీటిలో ఉత్తమమైన 12 ఎగ్జిబిట్‌లను ఎంపికచేసి వాటిని ప్రదర్శించిన ఉపాధ్యాయులను సన్మానించి ప్రశంసా పత్రాలను అందించారు. ఎంపిక చేయబడ్డ ఎగ్జిబిట్‌లతో జనవరి 4వ తేదీన జిల్లా కేంద్రంలో నిర్వహించి మేళాలో పాల్గొననున్నారు. విద్యార్థులకు సులభరీతిన బోధించడం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని ఎంపీపీ జంగం శ్రీనివాస్ అన్నారు. కార్యక్రమంలో నోడల్ అధికారి రాజేశ్వర్‌రావు, ఇంచార్జి తహశీల్దార్ చరణ్ సింగ్, ఎంపీపీ ఉపాధ్యక్షులు లక్ష్మీ రమేష్, పట్టణ సర్పంచి సత్యనారాయణ, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు దత్తు, ప్రధానోపాధ్యాయులు రామచంద్రాచారి, విజయ్‌కుమార్, వెంకటేశం, సుజాత, విఠల్, శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల ఉపకరణ మేళాను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్

బోధనోపకరణాలతో విద్యాభోదన సులువు:ఎంపిపి

పాపన్నపేట, డిసెంబరు 28, ప్రభాతవార్త: బోధన ఉపకరణాలతో విద్యా బోధన చేయడం సులువని ఎంపిపి అధ్యక్షురాలు చందన ప్రశాంత్ రెడ్డి అన్నారు. బుధవారం పాపన్నపేటలోని ఉన్నత పాఠశాలలో నిర్వహించిన టిఎల్ఎం మేళాను ఎంపిపి అధ్యక్షులు ప్రారంభించి ప్రసంగించారు. తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా టిఎల్ఎం మేళాను నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలవారు 250 ఉపకరణాలను ప్రదర్శించగా 20ఉపకరణాలు జిల్లా స్థాయికి ఎంపిక చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి మండల అధ్యక్షులు గడీల శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ గురుమూర్తిగౌడ్, ఎంపిటిసి సభ్యులు ఆకుల శ్రీనివాస్, కో-ఆప్షన్ సభ్యులు గౌస్, మండల నోడల్ అధికారి అంజాగౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరిసింగ్, ప్రతాప్‌రెడ్డి, కోత్తూరి రాజయ్య, పిఆర్‌టియు సంఘం అధ్యక్షులు మాధవరెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజు, రాష్ట్ర కార్యవర్గసభ్యులు కొత్తూరి రాజయ్య,కృష్ణమూర్తి, సిహెచ్ కిషన్, అంజనాచారి, వెంకటరామిరెడ్డి, ఏపి టిఎఫ్ నాయకులు బాలరాజు, హీరాలాల్, ఎస్‌టియు నాయకులు ఎల్లం బాలమల్లేశ్, తపస్ నాయ కులు సిద్దు, నరేందర్, రాజశేఖర్, మార్గం రాజు తదితరులు పాల్గొన్నారు.

యాక్సిడెంట్‌లో గాయపడిన స్నేహితుడికి ఆర్థిక సహాయం

బాధితుడి తల్లి పద్మమ్మకు ఆర్థిక సహాయం అందజేస్తున్న స్నేహితులు.

షాద్‌నగర్, డిసెంబర్ 28, (ప్రభాతవార్త) : మోత్కులగూడ గ్రామానికి చెందిన జెట్ట శ్రీశైలం గత రెండు రోజుల క్రితం నాగర్‌గూడ సమీపంలో యాక్సిడెంట్‌కు గురై తీవ్ర గాయాలపాలయ్యాడు. దీంతో అతని మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. బుధవారం విషయం తెలుసుకున్న జెట్ట శ్రీశైలం స్నేహితులు ఆసుపత్రికి చేరుకొని రూ.40వేల ఆర్థిక సహాయం బాధితుని కుటుంబ సభ్యులకు అందజేసిన తమ మానవత్వం చాటుకున్నారు. దాతల సహాయ సహకారాలతోనే ఈ సహాయం చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఆర్థిక సహాయం చేసిన వారిలో మోత్కులగూడ గ్రామానికి చెందిన యువకులు వానరాశి జగన్, జెట్ట భీరప్ప, నాని, ఆకాష్, శివ, మహేష్ తదితర మిత్ర బృందం ఉన్నారు.

ఇళ్ల కేటాయింపులో పేదలకు న్యాయం చేయాలి

-సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేష్

హుస్నాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త : డబుల్‌బెడ్‌రూం ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక విషయంలో అవకతవకలు వస్తున్న నేపథ్యంలో అందరూ ఫిర్యాదులు ఇచ్చేందుకు మరో పదిరోజుల పాటు అవకాశం ఇవ్వాలని తహసీల్దార్ గియాస్‌ఉన్నీసాబేగంకు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేష్ వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో తప్పుడుగా సర్వేచేసిన అధికారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. అర్హులైన పేదలకు న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం పట్టణ కార్యదర్శి కాలువల ఎల్లయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు అయిలేని సంజీవరెడ్డి, నాయకులు అయిలేని మల్లారెడ్డి, ఎండి అక్బర్ ఉన్నారు.

బలహీన వర్గాల కోసం పనిచేసిన పార్టీ కాంగ్రెస్

అక్కన్నపేట, డిసెంబరు 28, ప్రభాతవార్త : బలహీన వర్గాల సంక్షేమం కోసం పాటు పడిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఆ పార్టీ మండల అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య అన్నారు.బుధవరం పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంత రం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో వ్యవసాయానికి ఉచిత కరెంట్, రైతులకు రుణమాఫీ, 108 లాంటి పథకాలు తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు. కార్యక్రమంలో యవజన కాంగ్రెస్ అధ్యక్షుడు పాం డ్రాల దామోదర్, అక్కన్నపేట మండల టౌన్ అధ్యక్షుడు లింగమూర్తి, యూత్ అధ్యక్షుడు రాజు, గుగులోతు రాంబాబు, పర్శరాములు, రాజేష్, అక్బర్, రవి, లాటు, మల్లారెడ్డి, ఎల్లయ్య,రాజు, సమ్మయ్య,సారయ్య,అజయ్ పాల్గొన్నారు.

వసూళ్లలో 39శాతం పెరుగుదల నమోదు

నాగారం డిసెంబర్28,ప్రభాతవార్త : బిఎస్ఎ,ఎన్ఎస్ఇలలో నమోదైన,హైవేల విభాగంలో దేశంలోనే మొట్టమొదటి బహుశజాతి మౌలిక సదుపాయాల సంస్థ అయిన ఐఆర్‌బి ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలపర్స్ లిమిటెడ్ షేరుకు కూ 10 ముఖ విలువ కలిగి ఉన్న ప్రస్తుత ఈక్విటీ షేర్ల ఉప విభజన విభజన ద్వారా కంపెనీ తాలూకు షేర్ల పెట్టుబడిలో మార్పులు చేయాలని ప్రతిపాదనను పరిగణనలోకి తీసుకోవడం కోసం 4 జనవరి 2023న సమావేశమవుతున్నట్లు ప్రకటించింది.ఇటీవలే ఐఆర్‌బి ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్,దాని ప్రైవేట్ ఇన్విట్ ఆర్మ్ ఐఆర్‌బి ఇన్ఫ్రాస్ట్రక్చర్ ట్రస్ట్‌ట రెండూ ఉమ్మడిగా 2022 నవంబర్ నెలలో ఇయర్ టు ఇయర్ ప్రాతిపదికన టోల్ వసూళ్లలో 39శాతం పెరుగుదలను నమోదు చేసినట్లు ప్రకటించాయి.ఈ విషయంపై వీరేంద్ర డి మహైస్కర్ చైర్మన్ ,మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ...టోల్ వసూళ్లలో పెరుగుదల అన్ని ప్రాజెక్టుల వ్యాప్తంగా అన్ని వాహన విభాగాల్లో కొనసాగుతున్న పటిష్టతను ప్రతిఫలిస్తోంది.ఇది స్థూల -ఆర్థిక సూచిలకు అనుగుణంగా ఉందని తెలిపారు.

ఎంపిని విమర్శించే స్థాయి రఘునందన్‌రావుకు లేదు :

బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమణాగౌడ్

శివ్వంపేట, డిసెంబర్ 28 ప్రభాతవార్త: ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిని విమర్శించే స్థాయి దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావుకు లేదని, స్థాయిని మించి తప్పుడుగా విమర్శిస్తే తప్పకుండా నిలదీస్తామని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వై. రమణాగౌడ్ బుధవారం శివ్వంపేటలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో స్పష్టం చేశారు. నీచ సంస్కృతికి నిదర్శనంగా పేరుగాంచిన రఘునందన్‌రావుకు చిల్లర రాజకీయాలు చేయడం అలవాటే అని ఆయన ఆరోపించారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో ఎంపీగా ఉన్న ప్రభాకర్‌రెడ్డివల్ల ఆయన నియోజకవర్గంలో ఎనలేని అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని, ఇవన్నీ తెలియకుండా తప్పుడుగా ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తరువాత తెలంగాణ ప్రాంతం అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించిందని రమణాగౌడ్ గుర్తు చేశారు. అధికార పార్టీ ప్రజాప్రతినిధులు జోలికివస్తే ఊరుకునే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు. మరో 20 సంవత్సరాలు రాష్ట్రంలో కేసీఆర్ నాయకత్వం లోనే ప్రభుత్వం ఉంటుందనే విషయాన్ని బీజేపీ నాయకులు గుర్తుంచు కోవాలన్నారు. మెదక్ ఎంపీ కేపీఆర్, నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డిల నాయ కత్వంలో అందరినీ కలుపుకొని ముందుకు వెళ్తున్నామని రమణాగౌడ్ అన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

మున్సిపల్ మాజీ చైర్మన్ కడవెర్గు రాజనర్సు

సిద్దిపేట రూరల్, డిసెంబర్ 28, ప్రభాతవార్త : బిఆర్ఎస్ సర్కారు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటీ వరకు అన్ని వర్గాల సంక్షేమంతో పాటు రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతుందని మున్సిపల్ మాజీ చైర్మన్, సీనియర్ నాయకులు కడవెర్గు రాజనర్సు అన్నారు. బిఆర్ ఎస్ మైనార్టీ సెల్ విభాగం జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన ఫక్రొద్దీన్‌ను బుధవారం అయన ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులతో కలిసి అభినందించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం అయన మాట్లాడుతూ జిల్లాలో ముస్లిం మైనార్టీలను కలుపుకొని పార్టీని మరింత బలోపేతం చేయడంతోపాటు మంత్రి హరీష్‌రావుకు మంచి పేరు తేవాలన్నారు. జిల్లా లో మంత్రి హరీష్‌రావు మైనార్టీల సంక్షేమానికి కృషిచేస్తున్నారని తెలిపారు. మైనార్టీల సంక్షేమానికి సిఎం కెసిఆర్ నాయకత్వంలో అమలు చేస్తున్న పథకాలను అర్హులకు అందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కలకుంట్ల మల్లికార్జున్, సద్ది నాగరాజురెడ్డి, నాయకం లక్ష్మణ్, కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్, పార్టీ నాయకులు వంగ తిరుమల్‌రెడ్డి, బాబుజానీ, బాబా, మోయిజ్, అల్లం ఎల్లం, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

పంట పొలాలను పరిశీలించిన ఏఓ, ఏరువాక శాస్త్రవేత్త

మర్కుక్, డిసెంబర్ 28 (ప్రభాతవార్త): మండల పరిధిలోని పలు గ్రామా ల్లో బుధవారం మండల వ్యవసాయాధికారి నాగేందర్‌రెడ్డి, ఏరువాక శాస్త్రవేత్త విజయ్‌లు అధిక సాంద్రత పద్ధతి ద్వారా సాగుచేసిన పత్తి పంట పొలాలను క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వానాకాలంలో అధిక సాంద్రత పద్ధతిలో పత్తి పంట సాగుచేసిన రైతులకు మంచి దిగుబడులు వచ్చాయని తెలిపారు. ఈ పద్ధతి ద్వారా రైతులు పత్తి పంట సాగు చేసుకోవాలని సూచించారు. అలాగే ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న ఆయిల్‌ఫామ్ తోటలపై మొగ్గ చూపాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి విష్ణువర్ధన్, రైతులు పాల్గొన్నారు.

నారుమడిలో సస్యరక్షణ చర్యలు తీసుకోవాలి: ఎవో

రామాయంపేట, డిసెంబర్ 28, ప్రభాతవార్త : నారుమడిలో సస్యరక్షణ చర్యలుతీసుకోవాలని మండల వ్యవసాయాధికారి రాజ్‌నారాయణ అన్నారు. బుధవారం ఆయన కోనాపూర్ గ్రామంలో నారుమడి పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సస్యరక్షణ చర్యలు గూర్చి రైతులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామాయంపేట మండల వ్యాప్తంగా 10 వేల ఎకరాల్లో వరి సాగయ్యే అవకాశముందన్నారు. ఇప్పటివరకు 9200 ఎకరాలకు సరిపడా వరి నార్లు రైతులు పోసుకోవడం జరిగిందన్నారు. ఆకు చివర్లో ఎరుపు రంగు మచ్చలు, ఇటుక రంగు వర్ణంలో కొనలు ఎండిపోతున్నాయని ఇవి చలి ప్రభావం వల్ల పలు సూక్ష్మపోషకాల లోపాలతో పాటుగా జింకు లోపం అక్కడక్కడా అగ్గి తెగులు గమనించడం జరిగిందన్నారు. సూక్ష్మ పోషకాల నివారణకు ఫార్ములా-4, ఫార్ములా-6 అనే పోషకమును లీటర్ నిటికి ఐదు గ్రాముల చొప్పున కలిపి పిచికారి చేయ వలసి ఉంటుందన్నారు. జింక్ లోప నివారణకు జింక్ సల్ఫేట్ లేదా జింక్ ఆక్సైడ్ రెండు మిల్లీ లీటర్లు నీటికి కలిపి పిచికారి చేసుకున్నట్లైతే జింకు లొపాన్ని నివారించవచ్చని, అగ్గి తెగులు నివారణకు కార్బన్డిజం లేదా ట్రైసైక్లోజోల్ 1 గ్రాము లీటర్ నీటికికలిపి పిచికారి చేసుకోవాలని, కాండంతో తొలుచు పురుగు నివారణకు నారుమడి లోనే ఒక కేజీ కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను వాడాల్సి ఉంటుందన్నారు. చలి ప్రభావం నుండి నారు మడిని రక్షించుకోవడానికి సాయంత్రం వేళలో నీటిని తీసివేసి ఉదయాన్నే వెచ్చటి బోర్ నీటిని పెట్టినట్లైతే, అదేవిధంగా మంచు ప్రభావం వారి నాడుపై నేరుగా పడకుండా పరదాలు కప్పుకొని సంరక్షంచుకోవాలన్నారు. రెండు నుంచి నాలుగు కేజీల వానపాముల ఎరువులు వాడాలని, నారు మడికి రెండు కేజీల డిఏపి, ఒక కేజీ పొటాషియం అందించాల్సి ఉంటుందన్నారు. భాస్వరం ఎరువుల వాడకం తగ్గించడానికి భాస్వరం కరిగించే జీవన ఎరువులు వాడాల్సి ఉంటుందని తెలిపారు.

గెలుపొందిన వారికి బహుమతులు అందించనుంది

శామీర్‌పేట డిసెంబర్28,ప్రభాతవార్త : అతిపెద్ద క్రిప్టో పెట్టుబడి యాప్ కాయిన్ స్విచ్ ఇండియన్ క్రిప్టో కమ్యూనిటీ కోసం కాయిన్‌స్విచ్ ప్రో లీగ్‌ని ప్రకటించింది.ట్రేడింగ్ లీగ్ తమ ర్యాంకింగ్‌ను పెంచుకునేందుకు తమ ట్రేడింగ్ అనుభవాన్ని వినియోగించుకునే నైపుణ్యం కలిగిన వ్యాపారులకు మొత్తం రూ.10లక్షల విలువైన బహుమతులను అందిస్తుండగా టాప్ ట్రేడర్ పోటిలో గెలువనున్నారు.పోటిలో గెలిచేందుకు వినియోగదారుడు కాయిన్ స్విచ్ ప్రో ఫ్లాట్ ఫారమ్‌లో వ్యాపారం చేయాలి టాప్ 200 వ్యాపారులు సూపర్ బైక్ ,ఐఫోన్ ఎక్స్‌బాక్స్ కన్సోల్ బిట్ కాయిన్‌లో రివార్డ్‌లతో సహా బహుమతులు గెలుచుకుంటారని వెల్లడిచింది.

నర్సింహారెడ్డిని పరామర్శించిన ప్రతాప్‌రెడ్డి

వర్గల్, డిసెంబర్ 28 (ప్రభాతవార్త): వర్గల్ మండలం నెంటూర్ గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు, రాజకీయ వ్యవహారాల కమిటీ అధ్య క్షుడు కన్నెబోయిన నర్సింహారెడ్డి కొన్ని రోజులుగా కిడ్నీల వ్యాధితో బాధ పడుతూ ఆర్‌విఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి బుధవారం ఆర్‌విఎం ఆసుపత్రికి వెళ్ళి నర్సింహ్మారెడ్డిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. నర్సింహ్మారెడ్డికి మెరుగైన వైద్యం అందించాలని ఆర్‌విఎం వైద్యులను కోరారు. నర్సింహ్మారెడ్డి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వారివెంట ఎంపిటిసి షాదుల్లా, బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కనకరాజు తదితరులు ఉన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



కుర్వగూడలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

షాబాద్, డిసెంబర్ 28, ప్రభాతవార్త : గ్రామీణ ప్రాంత ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని బీజేవైఎం మండల అధ్యక్షులు దాదె మహేష్ తెలిపారు.బుధవారం మండల పరిధిలోని కుర్వగూడలో కామినేని ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత షుగర్, బీపీ, జనరల్ చెకప్ క్యాంపును నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గ్రామీణ ప్రాంత ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో వైద్య సిబ్బంది శ్రీజ, సందీప్, రూప, రమాదేవి, గ్రామస్థులు, మల్లేష్, హరీష్, జంగయ్య, శ్యామ్, శ్రీకాంత్, ఆశోక్ తదితరులు ఉన్నారు.

తూంకుంటలో సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన

తూంకుంటలో సిసి రోడ్ల నిర్మాణ పనులకు మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు శంకుస్థాపన చేసిన దృశ్యం,పాల్గొన్న కౌన్సిలర్,కోఆప్షన్, తదితరులు

శామీర్‌పేట, డిసెంబరు 28, ప్రభాతవార్త తూంకుంట మున్సిపాల్టీలోని 5వ వార్డులో 14లక్షల రూపాయలతో సిసి రోడ్ల నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు పేర్కొన్నారు. బుధవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని 5వ వార్డులో సిసి

స్వామియే...శరణమయ్యప్ప

-వైభవోపేతంగా అయ్యప్ప పడిపూజ

నందిగామలో నిర్వహించిన మహాపడిపూజ

నందిగామ డిసెంబర్28,ప్రభాతవార్త : స్వామి దిత్తత తోం తోం...అయ్యప్ప దిత్తత తోం తోం..స్వామియే శరణం అయ్యప్ప అంటూ నందిగామ మారుమోగ్రింది. మంగళవారం రా త్రి అయ్యప్ప స్వామి దేవాలయం ఆవరణలో అంగరంగ వైభవంగా అయ్యప్ప మహాపడి పూజను నందిగామ అయ్యప్ప దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.గురుబ్రహ్మ శ్రీశ్రీశ్రీ సతీషన్ నాయర్ గురుస్వామి నేతృత్వంలో సాగిన ఈ మహాపడి పూజకు చుట్టూ పక్కల నుండి వేలాదిగా స్వాములు ,భక్త జనులు తరలివ చ్చారు.సినియర్ గురుస్వామి హారీజీపన్ పాడిన అయ్యప్ప భక్తిపాటలకు శృతికలసి ఆటపాటలతో హోరెత్తించారు.అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ మహాపడి పూజతో ఆలయ పరిసర ప్రాంతాలు భక్త జనులతో పులకించి ఆధ్యాత్మిక వాతావరణాన్ని చోటు చేసుకుంది. ఈ సందర్భంగ భారీ ఎత్తున్న అన్నదానం చేశారు. ఈ వేడుకల్లో సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి,ఉప సర్పంచ్ మెక్కొండ కుమార్‌గౌడ్,సీనియర్ గురుస్వామి టి.ఆచారి,అశోక్,ఎఎంసి మాజీ చైర్మన్ నారాయణ రెడ్డి,కొత్తూరు ఎంపిపి పిన్నింటి మధుసూధన్ రెడ్డి, ఎంపిటిసిలు కొమ్ముకృష్ణ,చంద్రాపాల్ రెడ్డి,దేవల్లే కుమారస్వామి గౌడ్,మాజీ సర్పంచ్ వి.రాంరెడ్డి,మాజీ జడ్పిటిసి మామిడి శ్యాం సుందర్ రెడ్డి,రెడ్ క్రాస్ సొసైటి చైర్మన్ భీంరెడ్డి,మాజీ సర్పంచ్ ఎనుగు జనార్దన్ రెడ్డి,గురుస్వాములు బి.లక్ష్మయ్య యాదవ్, బి.సుదర్శన్ గౌడ్,ఎదిరే శ్రీకాంత్ గౌడ్,చించోటి కృష్ణ,బి.కృష్ణ యాదవ్,టైలర్ కృష్ణ,మేకం రాజు,కావలి ప్రభాకర్,మాజీ వైస్ ఎంపిపి ఎం.పాండు నాయక్,చుట్టు ప్రక్కల నుండి వచ్చిన భక్తులు,గ్రామస్థులు,భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

హిందూ ధర్మాన్ని రక్షించాలి

-ఉమ్మడి మండలాల మాజీ ఎంపిపి శివశంకర్ గౌడ్

హనుమాను దేవాలయంలో మాజీ ఎంపిపిని సన్మానిస్తున్న బుయ్యనీ వీరేందర్ గౌడ్

నందిగామ డిసెంబర్ 28,ప్రభాతవార్త : హిందు ధర్మ రక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నందిగామ-కొత్తూరు ఉమ్మడి మండలాల మాజీ ఎంపిపి ఎం.శివశంకర్ గౌడ్ అన్నారు.నందిగామ మండలం వెంకమ్మ గూడ హనుమాన్ దేవాలయంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బుయ్యని వీరేందర్ గౌడ్‌తో కలిసి పూజలు చేవారు.ఈ సందర్భంగా శివశంకర్ గౌడ్ మాట్లాడుతూ... ప్రపంచంలో ఆయా దేశాల చరిత్రలు సంస్కృతులు గొప్పవిగా విరాసిల్లినప్పటికి భారత దేశ సంస్కృతి సంప్రదాయాలు చాల గొప్పవన్నారు.హిందూ దేశంలో హిందువుగా జన్మించడం వరమని అన్నారు. భగవంతుని దీవెనలతో అందరూ బాగుండాలి..అందరికి మంచి జరగాలని వెడుకున్నట్లు చెప్పారు.ఈ సందర్భంగా మాజీ ఎంపిపిని ఘనంగా సన్మానించారు.

కాంగ్రెస్ మండల అధ్యక్షడికి మాతృవియోగం

-పలువురు కాంగ్రెస్-బిఆర్ఎస్ నాయకులు పరామర్శ

నందిగామ డిసెంబర్28,ప్రభాతవార్త : మండల కేంద్రమైన నందిగామ పరిధిలోని జంగోని గూడకు చెందిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జంగ నర్సింలు తల్లీ శతాధిక వృద్ధురాలు జంగబాలమ్మ (100) బుధవారం మద్యాహ్నం మృతి చెందారు.ఆమె గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ పరిస్థితి విషమించిందని కుటుంబ సభ్యులు తెలిపారు.జంగ నర్సింలు తల్లీ మృతి చెందారన్న సమాచారం తెలిసిన పలువురు కాంగ్రెస్,బిఆర్ఎస్,బిజెపి పార్టీలకు చెందిన రాజకీయ ప్రముఖులు,నాయకులు పారిశ్రామికవెత్తలు ,కార్మికులు తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ తమ ప్రగాఢ సానుభూతిని తెలియజే శారు.ఈ సంఘటనతో జంగొనిగూడలో తీవ్ర విషాదం అలుము కుంది.గురువారం మధ్యాహ్నం జంగోని గూడలో అంత్యక్రియలు నిర్వహిస్తారని పేర్కొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

తలకొండపల్లి డిసెంబర్28,ప్రభాతవార్త : తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామపంచాయతీ చెన్నంపల్లి గ్రామానికి చెందిన అయిల్ వెంకటమ్మ మృతి చెందాడంతో విషయం తెలుసుకున్న సర్పంచ్ సంగీతా శ్రీనివాస్ యాదవ్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సాను భూతి తెలియజేస్తూ తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 3వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ గౌడ్,మస్క వెంకటయ్య,పెంటయ్య గౌడ్, కృష్ణయ్య, చంద్రయ్య గౌడ్,నర్సింహా,పాల్గొన్నారు.

గట్టుఇప్పలపల్లి గ్రామంలో : మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామానికి చెందిన రాగుల పెంటమ్మ మరణించడంతో విషయం తెలుసుకున్న మాజీ జాతీయ బిసి కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి పిలుపుమేరకు జిల్లా బిజెపి కార్యదర్శి శానమోని పాండు 2500 రూపాయలను వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి ఓబిసి మండల అధ్యక్షుడు వడ్డే విజయ్,పవన్ వాల్మీకి బూత్ అధ్యక్షుడు పవన్ కొత్తపల్లి కృష్ణయ్య, భూత అధ్యక్షుడు రాజశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు తోడ్పాటునందించండి

ఆమనగల్లు, డిసెంబర్28, ప్రభాతవార్త: ఆమనగల్లు పట్టణంలో ఏర్పాటు చేయతలపెట్టిన రాజ్యాంగ నిర్మాత, బాబా సాహేబ్ డా. బిఆర్. అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు తోడ్పాటునందించాలని అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఒగ్గు మహేశ్ స్థానిక ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్‌ను కోరారు. బుధవారం ఆమనగల్లు పట్టణంలో పర్యటించిన ఎమ్మెల్యేను స్థానిక ప్రజాప్రతినిధులు, అంబేడ్కర్ యువజన సంఘం ప్రతినిధులతో కలిసి కలుసుకున్న ఒగ్గు మహేశ్ విగ్రహం ఏర్పాటును ఎమ్మెల్యేకు వివరించారు. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ప్రధాన గేటు సమీపంలో డా. బిఆర్. అంబేడ్కర్ భారీ విగ్రహం, పార్కు ఏర్పాటు చేయతలపెట్టినట్లు మహేశ్ వివరించారు. ఆర్థిక సహాయ సహకారాలు అందించి విగ్రహ ఏర్పాటులో భాగస్వాములు కావాలని కోరారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో సంఘం ప్రధాన కార్యదర్శి కొర్రె రవి, ఉపాధ్యక్షుడు గోరటి దేవేందర్, వస్పుల రంజిత్, నరేందర్‌నాయక్, వస్పుల సాయిలు, విఠాయిపల్లి రమేశ్,జంతుక కిరణ్, ఒగ్గు శ్రీను, కృష్ణానాయక్, సుమన్‌నాయక్, జంగయ్య, వినోద్, గడ్డం శ్రీను, వడ్డెమోని శివ కుమార్ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న ఒగ్గు మహేశ్

ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు

సీనియర్ కాంగ్రెస్ నాయకులను సన్మానిస్తున్న వీర్లపల్లి శంకర్, తదితరులు

తలకొండపల్లి జెండా ఎగరవేస్తున్న కాంగ్రెస్ నాయకులు

షాద్‌నగర్ పట్టణంలో

షాద్‌నగర్, డిసెంబర్ 28, (ప్రభాతవార్త) : దేశంలోనైనా, రాష్ట్రంలోనైనా ఏ రాజకీయ నాయకుడైన స్వార్థంతో చేసే రాజకీయాలు ఎన్నటికి మంచిది కాదని, ఇలాంటి రాజకీయాలకు పాల్పడుతున్న బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ప్రజలను మోసం చేస్తూ పబ్బం గడుపుతున్నాయని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి వీర్లపల్లి శంకర్ ఆరోపించారు బుధవారం కాంగ్రెస్ పార్టీ 137వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కారించుకొని పట్టణంలోని కేశంపేట చౌరస్తా సమీపంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో ఆవిర్భావ వేడులను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులైన యాదయ్యయాదవ్, బాబర్‌ఖాన్, చెన్నయ్య తదితరులను వీర్లపల్లి శంకర్ శాలువ పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఉద్భావించి 137 సంవత్సరాలు పూర్తి చేసుకొని ఎందరో గొప్ప రాజకీయ నాయకులను అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి ఉందని ఆయన అన్నారు. బోయే రోజుల్లో పార్టీని అధికారంలోకి తీసుకురావాల్సిన బాధ్యత పార్టీలోని ప్రతి కార్యకర్తపై ఉందని ఆయన ఈ సందర్భంగా పార్టీ నాయకులకు గుర్తు చేశారు.

ఘనంగా పీజేఆర్ వర్ధంతి వేడుకలు...

కాంగ్రెస్‌పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కారించుకొని జెండా ఆవిష్కారణ కార్యక్రమాన్ని పూర్తి చేసిన అనంతరం కాంగ్రెస్ పార్టీ దివంగత నేత, కార్మికుల కోసం నిరంతరం కృషి చేసిన కార్మిక నేత పీజేఆర్ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి వీర్లపల్లి శంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పీజేఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.... పీజేఆర్ కార్మిక నేతగా, బీద ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన మహానేత అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు బాబర్‌ఖాన్, సీనియర్ నాయకుడు యాదయ్యయాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి అందె మోహన్, 7వ వార్డు కాంటెస్ట్ కౌన్సిలర్ కొప్పునూరి ప్రవీణ్‌కుమార్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, కిసాన్ కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తలకొండపల్లి మండలంలో

తలకొండపల్లి డిసెంబర్28,ప్రభాతవార్త : తలకొండపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జెండాన ఆవిష్కరించి జై కాంగ్రెస్ జైజై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుజ్జుల మహేష్ ,టిపిసిసి రాష్ట్ర కిసాన్ సెల్ నాయకులు మోహన్ రెడ్డి,కల్వకుర్తి అసెంబ్లీ సోషల్ మీడియా ఇన్‌చార్జీ అసెంబ్లీ కార్యదర్శి రవీందర్ యాదవ్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి,కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు విష్ణు గౌడ్,నిడదవెల్లి తిరుపతి సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుదర్శన్ రెడ్డి,వెంకటయ్య,మాజీ ఉప సర్పంచ్ చెన్నకేశవులు,కాంగ్రెస్ మహిళా మండల నాయకురాలు చెన్నమ్మ,యూత్ కాంగ్రెస్ నాయకులు ఆరిఫ్ అనిల్ రమేష్, వెంకట్ ,సాయినాథ్,శ్రీను,అఖిల్ బాబా,పాల్గొన్నారు.

జిల్లెడు చౌదరిగూడ మండలంలో

జిల్లెడు చౌదరిగూడ, డిసెంబర్ 28,(ప్రభాతవార్త): దేశంలో బిజేపి, రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీలను నమ్మిన ప్రజలను నట్టేట ముంచేశారని కాంగ్రెస్ పార్టీ టిపిసిసి కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు. బుదవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని రావిర్యాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ 137ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండావిష్కరణ కార్యక్రమాన్ని మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు ఆద్వర్యంలో నిర్వహించారు.

గ్రామ కమిటీ ఎన్నిక...

కాంగ్రెస్ పార్టీ రావిర్యాల గ్రామ కమిటీని ఏకగ్రీవం ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా శివకుమార్, ఉపాధ్యక్షులుగా అంజనేయులు, ఈశ్వరయ్య, కార్యదర్శిగా వెంకటయ్య, వర్కింగ్ ప్రసిడెంట్ నీలయ్య, ప్రధాన కార్యధర్శి జంగయ్య, ప్రచార కమిటి అధ్యక్షుడు మహేష్‌గౌడ్‌లతో పాటు మరో పది మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కొందుర్గు మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి. కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు వెంకట నర్సింహారెడ్డి, బిసి సెల్ తాలుక అధ్యక్షుడు చంద్రశేఖర్, మండల అధ్యక్షుడు వడ్డె వెంకట్‌రాములు, నాయకులు పురుశోత్తంరెడ్డి, సలీం, సయ్యాద్ హసన్, శ్రీనివాస్, యాదగిరి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తూర్ మండలంలో

కొత్తూర్, డిసెంబర్ 28, ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ 138 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కొత్తూర్ మండల, పురపాలక కేంద్రంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు టీపీసీసీ డెలిగేట్ సభ్యులు కడెంపల్లి శ్రీనివాస్‌గౌడ్ పార్టీ జెండాను ఎగురవేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్తూర్ మున్సిపాలిటీ కౌన్సిలర్ మాదారం నరసింహగౌడ్, సోమ్లా నాయక్, మాజీ ఉపసర్పంచ్ జె.శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ మాదారం అనురాధకృష్ణగౌడ్, జంగాగళ్ల నరేష్, వెంకటేష్‌ముదిరాజ్, శ్రీనివాస్‌ముదిరాజ్, విష్ణుమూర్తి, ఎండీ సద్దాం, జనార్దన్‌రెడ్డి, పరందాములుగౌడ్, విట్టలచారి, నవీన్‌గౌడ్, కాంట శ్రీను, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

షాబాద్ మండలంలో

షాబాద్, డిసెంబర్ 28, ప్రభాతవార్త : కేంద్ర, రాష్ట్రాల్లో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం షాబాద్ మండల కేంద్రంలో పార్టీ నాయకులతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో డీసీసీ ప్రధానకార్యదర్శులు కుమ్మరి చెన్నయ్య, పామెన భార్గవరాం, పార్టీ మహిళా అధ్యక్షురాలు అశ్విని, బీసీసెల్ అధ్యక్షులు చంద్రయ్య, సర్పంచ్ ప్రతాప్‌రెడ్డి, ఎంపీటీసీ ఆశోక్, నాయకులు ఖుద్దూస్, మల్లేష్, ఆంజనేయులుగౌడ్,

పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు

కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

శేఖర్, రవీందర్, కిషోర్, శ్రీరాంరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, గౌరీశ్వర్, యాదయ్య, మహేష్, జలీల్, శ్రీనివాస్, ఇక్బాల్, వెంకట్‌రెడ్డి, నర్సింలు, కృష్ణ, యాదయ్య, బురాన్, దస్తగిరి, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

మొయినాబాద్ మండలంలో

మొయినాబాద్, డిసెంబర్ 28, ప్రభాతవార్త : మొయినాబాద్ మండల పరిధిలోని కనకమామిడి గ్రామంలో కాంగ్రెస్ మండల కమిటి ఆధ్వర్యంలో ఘనంగా కాంగ్రెస్ ఆవీర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యాక్రమానికి ముఖ్యఅతిధిలుగా టీపీసీసీ కార్యావర్గ సభ్యుడు శాబాద్ దర్శన్ హజరై కాంగ్రెస్ ఆవీర్భావ దినోత్సవంలో భాగంగా జెండాను ఆవిష్కరించారు, కనకమామిడి గ్రామంలోని కాంగ్రెస్ సీనియర్ నాయకులకు మండల కమిటి సన్మానించారు,ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గౌరి సతీష్, మండల సహకార సంఘం చైర్మెన్ చంద్రారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు మానయ్య, ఎంపీటీసీ పట్నం రామ్ రెడ్డి, మాజి సర్పంచ్ కత్తుల సత్యనారాయణ, మండల రైతు సంఘం అద్యక్షులు బోక్క వెంకట్ రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులఉ గణేష్ గౌడ్, ఉపాద్యాక్షులు నారయణపూరం మహేందర్ ముదిరాజ్, జిలాన్స నాయకులు జంగారెడ్డి, మండల సీనియర్ నాయకులు మర్రి రవిందర్ రెడ్డి, నియోఎజకవర్గ ఎస్ఎస్‌యూఐ అధ్యక్షులు మధు, రాజేష్ గౌడ్, మండల యువజన కాంగ్రఎఉస్ అధ్యక్షులు నిరంజన్ గౌడ్, కుమ్మరి రమేష్ కాంగ్రెస్ నాయకులు, కార్యాకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు,

జనవరి 8న మెగా జాబ్‌మేళా

- జాబ్‌మేళా పోస్టర్‌ను విడుదల చేసిన బీఆర్ఎస్ నాయకులు
- నిరుద్యోగులకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలంటున్న జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఈటగణేష్

షాద్‌నగర్, డిసెంబర్ 28, (ప్రభాతవార్త) : షాద్‌నగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ చొరవతో భారీ ఎత్తున జనవరి 8న మెగా జాబ్‌మేళా కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నామని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. బుధవారం షాద్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మెగా జాబ్‌మేళకు సంబంధించి వాల్ పోస్టర్ విడుదల కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ వైస్ చైర్మన్, పట్టణ అధ్యక్షుడు నటరాజన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మున్సిపల్ చైర్మన్ నరేందర్, ఎంపీపీలు ఖాజాఇద్రీస్, మధుసూదన్‌రెడ్డి, జడ్పీటీసీలు పి.వెంకట్‌రాంరెడ్డి, విశాలశ్రావణ్‌రెడ్డి తదితర సీనియర్ బీఆర్ఎస్ నాయకులు హాజరై జాబ్‌మేళా వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మీడియాతో మాట్లాడుతూ... ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ షాద్‌నగర్ నియోజకవర్గం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని, ఇలాంటి ఎమ్మెల్యే మనకు దొరకడం చాలా అదృష్టమని వారు కొనియాడారు. ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ఆధ్వర్యంలో షాద్‌నగర్ నియోజకవర్గంలోని నిరుద్యోగుల కోసం మరో పెద్ద ఎత్తున మేగా జాబ్‌మేళా ఏర్పాటు చేయబోతున్నామని వారు పేర్కొన్నారు. జనవరి 8న జరిగే ఈ జాబ్‌మేళలో సుమారు 50 కంపెనీలు పాల్గొంటున్నాయని, 7వేల ఉద్యోగాలు లక్ష్యం బారీ స్థాయిలో జాబ్‌మేళ నిర్వహించబోతున్నామని అన్నారు. నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతి, యువకులు ఈ సదావకాశాన్ని ఉపయోగించుకొని ఉజ్వల భవిష్యత్తుకు పునాధి వేసుకోవాలని వారు ఆకాంక్షించారు. ఏడో తరగతి చదివిన నిరుద్యోగుల నుంచి పోస్ట్ గ్రాడ్యుయేట్స్ వరకు ప్రతి ఒక్కరు ఈ జాబ్‌మేళాకు హాజరు కావచ్చునని

వాల్‌పోస్టర్‌ను విడుదల చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు.

వారు పేర్కొన్నారు. అభ్యర్థులకు ఇతర సమాచారం కోసం హెల్ప్‌లైన్ నెంబర్లను సహితం ఏర్పాటు చేయడం జరిగిందని, క్యూఆర్ కోడ్ సహితం ఏర్పాటు చేయడం వల్ల అభ్యర్థులు నేరుగా లింక్ ఓపెన్ చేసి తమ ధరఖాస్తులను నమోదు చేసుకోవచ్చునని వారు ఈ సందర్భంగా మీడియాకు వివరించారు. జనవరి 8న హైదరాబాద్ రోడ్డులోని రెడ్ రోజ్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసే ఈ మేగా జాబ్‌మేళా ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం, కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బిజెపి రాంపూర్ గ్రామ కమిటీ ఎన్నిక

తలకొండపల్లి డిసెంబర్28,ప్రభాతవార్త : రాంపూర్ గ్రామ బిజెపి నూతన కమిటీని ఎన్నుకున్నారు.బుధవారం నాగర్‌కర్నూల్ ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్,చంద్రధన సర్పంచ్ బక్కి కుమార్ ఆధ్వర్యంలో రాంపూర్ గ్రామ నూతన అధ్యక్షుడిగా ముక్తాల ప్రవీణ్ గౌడ్‌ను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా తిక్కల జంగయ్య,కటికల శేఖర్,ప్రధాన కార్యదర్శి అఖిల్ యాదవ్,సోషల్ మీడియా కన్వీనర్ కాకి కుమార్,ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షుడిగా నందిగామ శివకుమార్,మైనార్టీ గ్రామ అధ్యక్షుడు ఎండి రహీం,సభ్యులు మాధవాచారి,మధు తిక్క రమేష్,సప్పిడి మహేష్,మల్లేష్, సుబ్బు,మహేష్, చందు, శ్యామ్,మల్లేష్,యువకులు,తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు రాఘవేందర్ గౌడ్ సహాయం

తలకొండపల్లి డిసెంబర్28,ప్రభాతవార్త : పాఠశాలల బలోపేతానికి తనవంతు సహాయ సహకారాలు అందస్తానని రాఘవేందర్ గౌడ్ పేర్కొన్నారు.బుధవారం తలకొండపల్లి మండల పరిధిలోని వెంకట్రావు పేట గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలని బోల్లం రాఘవేందర్ గౌడ్ తన వంతు సహాయంగా 5వేల రూపాయలను పాఠశాల చైర్మన్ కెంచ రమేష్ ఆధ్వర్యంఒల ప్రధానోపాధ్యాయురాలు రాజ్యలక్ష్మికి అందజేశారు.ఈ సందర్భంగా ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యను బోధిస్తున్న ఉపాధ్యాయులకు దన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సాయి బాబా,బాలకృష్ణ,రవి,తదితరులు పాల్గొన్నారు.

37ఏళ్ళ తరువాత కలుసుకున్న బాల్యమిత్రులు

ఆమనగల్లు, డిసెంబర్28, ప్రభాతవార్త: ఆమనగల్లు పట్టణంలోని కళ్యాణి గార్డేన్స్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆనందోత్సవాల మధ్య విజయవంతంగా జరిగింది. ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 1985-86 విద్యాసంవత్సరంకు చెందిన పదవతరగతి బ్యాచ్ విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. మూడు దశాబ్దాల క్రితం కలిసి చదువుకున్న నాటి విద్యార్థులు పూర్వ సమ్మేళనం వేదికపై కలుసుకుని పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. నాడు విద్య నేర్పిన గురువులను ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. వివిధ ప్రాంతాలలో స్థిరపడిపోయిన చాలా మంది సమ్మేళనంలో పాలు పంచుకుని ఆనందంగా గడిపారు. ఆత్మీయత, అనురాగాలకు వేదికగా మారిన సమ్మేళనం ఆంధ్యాతం ఉల్లాసంగా, ఉత్సాహంగా కొనసాగించారు. ప్రముఖ న్యాయవాది యాదిలాల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాటి జ్ఞాపకాలను నెమరువేసుకుని మురిసిపోయారు. గుత్తి బాలస్వామి, ఎంగలి రఘు, వెంకన్నబాబు, సత్యరాములు, విష్ణువర్ధన్‌రెడ్డి, గిరిధర్‌గౌడ్, బికుమాండ్ల రమేశ్, జానకిరామ్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, రిషి అవ్వారి నిరంజన్, గీత, మధురవాణి, కృష్ణవేణి, ఖాదర్‌ఖాద్రి, రాములు, రవిందర్‌రెడ్డి, చెన్నకేశవులు, ఎర్రవోలు యాదయ్య, పున్న చంద్రమౌళి, రాజు, కోట రాములు, నారాయణరెడ్డి, రాసమళ్ళ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో నాటి గురువులతో బాల్య మిత్రులు

సర్పంచ్‌కు ఎమ్మెల్సీ కసిరెడ్డి పరామర్శ

లక్ష్మణ్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లు, డిసెంబర్28, ప్రభాతవార్త: మండల పరిధిలోని సీతారాంనగర్ తండా సర్పంచ్‌ను బుధవారం ఉదయం స్థానిక ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి పరామర్శించారు. హైదరాబాద్ నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో లక్ష్మణ్ చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్సీ ఆమనగల్లు ఎంపిపి అనితవిజయ్, పోలెపల్లి సర్పంచ్ బల్‌రాంతో కలిసి పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్సీ కసిరెడ్డి కోరారు. ఎమ్మెల్సీ వెంట మాజీ ఎంపిటిసి జంగయ్య, సీతారాం తదితరులు ఉన్నారు.

స్వాతంత్ర్యం, దేశాభివృద్ధిలో కాంగ్రెస్ పార్టీ కీలకపాత్ర

ఘణాపూర్ పవర్‌గ్రిడ్ వద్ద కాంగ్రెస్‌పార్టీ పతాకాన్ని ఆవిష్కరించిన మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు మహేశ్‌గౌడ

వాలీబాల్ టోర్నీ పోస్టర్ విడుదల

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎగిరిశెట్టి సత్యం

ఆమనగల్లు, డిసెంబర్28, ప్రభాతవార్త:
ఆమనగల్లు మండలం శెట్టిపల్లి గ్రామంలో నిర్వహించతలపెట్టిన 3వ ఓపెన్ టు ఆల్ వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రచార పోస్టర్ గ్రామ సర్పంచ్ ఎగిరిశెట్టి గోదాదేవిసత్యం బుధవారం ఆవిష్కరించారు. జనవరి 28 నుండి 30వరకు జరగనున్న టోర్నమెంట్‌ను శెట్టిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్నారు. ఈసంధ ర్భంగా ఎగిరిశెట్టి సత్యం టోర్నీ వివరాలను వెళ్ళడిస్తూ ఓపెన్ టూ ఆల్ విభాగంలో మూడు విభాగాలలో మ్యాచ్‌లు ఉంటాయని, పురుషులు, బాలికలు, విద్యార్థులకు వేరువేరుగా మ్యాచ్‌లు ఉంటాయని చెప్పారు. పురు షుల విభాగంలో మొదటి బహుమతి క్రింద రూ. 20,116, రెండవ బ హుమతి రూ. 10,116, మూడవ బహుమతి రూ. 5116 నగదు, బాలికల విభాగంలో కూడా మొదటి బహుమతి రూ. 10116, ద్వితీయ బహుమతి రూ. 6116, తృతీయ బహుమతి రూ. 4116, నాల్గవ బహుమతి రూ. 3116 నగదును అందిస్తామని, అలాగే విద్యార్థులు బాలబాలికల విభా గంలో విజేతలకు మొదటి బహుమతి రూ. 4,116, ద్వితీయ బహుమతి రూ. 3,116, తృతీయ బహుమతి రూ. 2,116, నాల్గవ బహుమతి రూ. 1,116 నగదుతోపాటు షీల్డులు అందిస్తామని వివరించారు. మొదటి రెండు టోర్నీలకు విశేష స్పందన వచ్చిందని అదే స్ఫూర్తితో ఈదఫా టోర్నిని మరింతగా తీర్చిదిద్దుతున్నట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ వెంకటయ్య, వార్డు మెంబర్, స్వప్న మల్లేశ్, కుమార్, శెట్టిపల్లి ఎల్లయ్య, శెట్టిపల్లి వెంకటయ్య, కొమ్ము మధు, శెట్టిపల్లి జంగయ్య, రామకృష్ణ తది తరులు పాల్గొన్నారు.

వైభవంగా తుల్జాభవాని దసరా ఉత్సవాలు

తుల్జాభవాని దసరా ఉత్సవాలలో పాల్గొన్న ప్రజలు

బొంరాస్‌పేట్,డిసెంబర్28,ప్రభాతవార్త ః
బొంరాస్‌పేట్ మండల పరిధిలోని బొట్లోనితాండ గ్రామపంచాయతీ పరిధిలోని దేవులానాయక్‌తాండలో తుల్జాభవాని దసరా పండుగా ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.బంజారాల సంస్కృతి సంప్రదాయం, కట్టుబాట్లతో వైవిధ్య భరితంగా తుల్జాభవాని మాతకు తమ పద్ధతిలో బుధవారం నాడు పూజలను నిర్వహించారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నేహ్రూ నాయ క్,ఉపసర్పంచ్ సూర్యనాయక్,ఆలయ చైర్మన్ పండరి,ఉపాధ్యాక్షులు శంకర్ నాయక్,తులసిరామ్ నాయక్,బలరాం, సంతోష్,తాంప్రజలు పాల్గొన్నారు.

ప్రజల సహకారంతోనే మున్సిపాలిటీ ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా : చైర్మన్ చంద్రారెడ్డి

-మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు భూమిపూజ

నాగారం డిసెంబర్28,ప్రభాతవార్త :
ప్రజల సహకారంతోనే నాగారం మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు.నాగారం పురపాలక సంఘం పరిధిలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు అధికారులతో కలిసి నాయకులు శ్రీకారం చుట్టారు.బుధవారం 13వ.వార్డు భవాని నగర్‌లో మున్సిపల్ సాధారణ నిధుల నుండి సుమారు 14లక్షలతో డ్రైనేజీ సిసి రోడ్డు పనులు 15వ.వార్డు ఈస్ట్ గాంధీలో హెచ్ఎండిఎ నిధుల 10లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి భూమిపూజ చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్,కమిషనర్ వాణిరెడ్డి,కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకట్ రెడ్డి,కో ఆప్షన్ మెంబర్ ఆదాంషఫి, మున్సిపల్ సిబ్బంది కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి సహకారంతోనే గ్రామాలు అభివృద్ధి

సీసీ రొడ్డు పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్, కోఆప్షన్ సభ్యులు

పెద్దేముల్, డిసెంబరు 28, ప్రభాతవార్త:
తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి సహకారంతోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని సర్పంచ్ వీరప్ప అన్నారు. బుదవారం పెద్దేముల్ మండలం గాజీపూర్‌లో యంపీటీసిల ఫోరం రాష్ట్ర ఉపాధ్యాక్షులు వెంకటేష్‌చారీ మండల పరిషత్ నిధుల నుంచి రూ. 5 లక్షలు మంజూరు చేయించిన సీసీ రొడ్డు పనులను కోఆప్షన్ సభ్యులు నసీర్, మాజీ సర్పంచ్ రవికుమార్‌తో కలిసి సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వీరప్ప మాట్లాడుతూ ఎమ్మెల్యే పైలెట్ హయంలోనే గ్రామాలు కొత్తకళను సంతరించుకున్నాయని అన్నారు. పచ్చదనం పరిశుభ్రతతో పాటు గ్రామాలు అభివృద్ధి పథంలో ముందుకు దూసుకెళుతున్నాయని అన్నారు. నిధులు మంజూరు చేయించిన వెంకటేష్‌చారీకి కృతజ్ఞతలు తెలుపుతు యంపి రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళతామని, గ్రామాభివృద్ధిలో ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు చంద్రయ్యగౌడ్, కాంట్రాక్టర్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు అండగా నిలుస్తున్న మనోహర్ రెడ్డి

చౌడపూర్ డిసెంబర్28,ప్రభాతవార్త :
మండల పరిధిలోని చాకలపల్లి గ్రామానికి చెందిన చెంచు దేవమ్మ మరణించిన విషయం తెలుసుకొని డిసిసిబి చైర్మన్ బి.మనోహర్ రెడ్డి అందుబాటులో లేకపోయిన బాధిత కుటుంబానికి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని తన అనుచరులతో బాధితులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ నరసింహులు, బిఎంఆర్ యూత్ ప్రెసిడెంట్ రఘు,తిరుపతయ్య, చెన్నయ్య,అంజయ్య, హనుమంతు,మహిపాల్,తదితరులు పాల్గొన్నారు.

అవినీతి కౌన్సిలర్‌కు హఠావో... మున్సిపల్‌కు బచావో

-మేడ్చల్ మున్సిపల్ చైర్మన్ దీపికా నర్సింహారెడ్డి కౌన్సిలర్లకు రివర్స్ సవాల్

మేడ్చల్, డిసెంబర్ 28. ప్రభాతవార్త ః
చైర్మన్ హఠావో మేడ్చల్‌కు బచావో కాదు అవినీతి కౌన్సిలర్‌కు హఠావో మున్సిపల్‌కు బచావో అనే నినాదంతో ముందుకు వెళుతానని మేడ్చల్ మున్సిపల్ చైర్మన్ దీపిక నర్సింహారెడ్డి తిరుగుబాటు కౌన్సిలర్లకు సవాల్ విసిరారు.మున్సిపల్ చైర్మన్, కమిషనర్ వ్యవహారశైలిపై జరుగుతున్న వివాదంలో భాగంగా మూడు రోజుల నుండి స్థానికంగా లేని చైర్మన్ బుధవారం మేడ్చల్‌కు విచ్చేసి మున్సిపల్ కార్యాలయంలో విలేకరు లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ మున్సిపల్ కౌన్సిలర్లు కొంతమంది తనను కావాలని టార్గెట్ చేసి తమ ఇష్టం వచ్చినట్లు స్టేట్‌మెంట్లు ఇవ్వడం, నిరసన వ్యక్తం చేయడం సరికాదని ఘాటుగా స్పందించారు. మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలో తాను చేసిన అక్రమాలు ఎంటో, కౌన్సిలర్లు చూపాలని, తాను వ్యక్తిగతంగా మేడ్చల్‌లోని ఏ వార్డులో కూడ ఎలాంటి అక్రమాలకు పాల్ప డలేదని, అదే విదంగా తన వార్డులో కూడ తాను అక్రమాలు చేసినట్లు నిరూపిస్తే ఎంతకైనా సిద్ధమని అన్నారు. మున్సిపాలిటిలో కొంతమంది కౌన్సిలర్ల అవనీతి ఆగడాలకు అంతం లేకుండా పోయిందని, ఈ విషయాన్ని తనకు

మేడ్చల్ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ దీపికా నర్సింహారెడ్డి

తెలిసినా కూడ వారిని ప్రశ్నించలేదని, కాని వారు కావాలని తనపై లేనిపోని ఆరోనలు చేస్తూ రాద్దాంతం చేస్తున్నారని అన్నారు. ఈ విషయంలో తనకు తీవ్ర మనస్తాపం కలిగిందని, అందు చేతనే తాను ఒక నిర్ణయానికి వచ్చానని, తనపై వచ్చిన ఆరోపణలను, అధికారులకు కౌన్సిలర్లు చేసిన పిర్యాదులను ప్రజల సమక్ష్యంలో నివృత్తి చేయడానికి సిద్ధంగా ఉన్నానని, మేడ్చల్ నడిబొడ్డులో ప్రజల సమక్ష్యంలో అన్ని రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో కౌన్సిలర్లు ముందుకు వస్తే వారు అడిగే ప్రశ్నలకు ప్రతి ఒక్కదానికి సమా దానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నానని ఆమె స్పష్టం చేశారు. వార్డుల్లో కొంత మంది కౌన్సిలర్ల అవినీతి చిట్టా మొత్తం తన వద్ద ఉందని గ్రామ సభ ఏర్పాటు చేస్తే తనపై ఆరోపనలు చేస్తున్న వారి తప్పులేంటో లేదా తనపై వచ్చిన ఆరోపనలకు సమాదానాలేంటో తేల్చు కుందామని, వారు నిర్ణహించిన తేది రోజే నేను రావడానికి సిద్ధమని ఆమె ఘాటుగా సవాల్ విసిరారు. మున్సిపాలిటి పరిధిలో అధికార పార్టీ కౌన్సిలర్లే కాంట్రాక్టర్లుగా చలామణి అవుతూ వారు, వారి కుటుంబ సభ్యులే పనులు చేసుకుంటున్నారని, బిల్లులు కూడ వారే తీసుకుంటున్నారని, ఇక అవినీతి జరిగిందని చెప్పడం ఎంతవరకు సమంజసమో వారి విజ్ఞతకే వదిలివేస్తున్నామన్నారు. ఇక 17 అంశాలపై ఫిర్యాదు చేశారని విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆమె సమాదానం ఇస్తూ 17 అంశాలపై కౌన్సిలర్లు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారని, ఆ విషయాలపై కలెక్టర్‌కు సమాదానం ఇచ్చే బాధ్యత తనపై ఉందని, వాటిని పరిశీలించిన జిల్లా అధికారులే చూసుకుంటారని, దానికి తాను ప్రత్యక్షంగా సమాదానం చెప్పాల్సిన అవసరం లేదని ఆమె అన్నారు. మున్సిపాలిటి పరిధిలో భార్యల కన్నా భర్తల పెత్త నమే చలామణి అవుతున్నదని, భర్తల కోసం ఒక సమావేశం, భార్యల కోసం మరో సమావేశం ఏర్పాటు చేయాల్సివస్తున్నదని ఇలాంటివి ప్రశ్నిస్తే తమపైననే నిందలు మోపి అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నారని ఆమె ఆరోపించారు. ఇతర పార్టీలకు చెందిన కౌన్సిలర్ల వార్డులకు నిధులు ఇవ్వొద్దంటూ కొంతమంది కౌన్సి లర్లు రాద్దాంతం చేస్తున్నారని అన్నారు. ఏది ఏమైన అన్ని విషయాలు ప్రజలు ముందే తేల్చుకుందామని, అందుకు కౌన్సిలర్లు ఏ తేది నిర్ణయిస్తారో తేల్చు కోవాలని డిమాండ్ చేశారు.

విద్యార్థులు విషయ పరిజ్ఞానంలో పట్టు సాధించాలి

ఆమనల్లు, డిసెంబర్28, ప్రభాతవార్త:
విద్యార్థులు చదువులలో రాణించి ఉన్నత విద్యనభ్యసించాలని ఆకాంక్ష ఉంటే విషయ పరిజ్ఞానంలో పట్టు సాధించాలని కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్ అన్నారు. ప్రతి విద్యార్థి కలలను కనాలని వాటి సాధికారత కొరకై ఏకాగ్రత, అంకితభావంతో ముందుకు సాగాలని సూచించారు. బుధవారం ఆమనగల్లు మండల కేంద్రంలో పర్యటించిన ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, కస్తూరిభాగాంధి విద్యాలయం 8, 9, 10 తరగతులకు చెందిన దాదాపు 800మంది విద్యార్థులకు డిక్షనరీలు(నిఘంటువు) పుస్తకాలను ఉచితంగా పంపిణి చేశారు. సన్మార్గంలో ఎంచుకుని భవిష్యత్తులో బాధ్యత గల పౌరులుగా ఎదగాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ సర్దార్‌నాయక్, సిఐ జాల ఉపేందర్, కస్తూరాభాగాంధి ఎస్‌హెచ్‌ఓ జ్యోతి, జడ్పిటిసి అనురాధపత్యనాయక్, వైస్ ఎంపిపి జక్కు అనంతరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ తోట గిరియాదవ్, పిఏసిఎస్ చైర్మన్ గంప వెంకటేశ్‌గుప్త, మండల పార్టీ అధ్యక్షుడు అర్జున్‌రావు, నిట్టనారాయణ, దోనాదుల కుమార్, సోన శ్రీనునాయక్, సరిత

ఆమనగల్లులో విద్యార్థులకు డిక్షనరీ పుస్తకాలను పంపిణి చేస్తున్న ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్

పంతునాయక్, చుక్క నిరంజన్‌గౌడ్, సయ్యద్ ఖలీల్, రమేశ్‌నాయక్, దేరంగుల వెంకటేశ్, గుత్తి బాలస్వామి, కమటం వెంకటయ్య, ఎనుముల రమేశ్, జయరాంనాయక్, పూసలి భాస్కర్, ఉప్పల రాములుయాదవ్, విఠాయిపల్లి రమేశ్, వస్పులసాయిలు, శ్రీనునాయక్, పురుషోత్తం, శేఖర్, జంతుక కిరణ్, తదితరులు ఉన్నారు.

టీఎల్ఎం మేళా అదుర్స్ .!

- ఉపాధ్యాయుల కృషి అభినందనీయం
- మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న

బోధన అభ్యాస సామాగ్రిని పరిశీలిస్తున్న చైర్‌పర్సన్

తాండూరు, డిసెంబరు 28, ప్రభాతవార్త :
ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల బోధనాభ్యాసన ప్రక్రియను అహ్లాదకరంగా మార్చేందుకు నిర్వహిస్తున్న (టీఎల్ఎం) టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ మేళా అదుర్స్ అనిపించింది. వికారాబాద్ జిల్లా తాండూరులోని ప్రభుత్వ నెం.1 పాఠశాలలో బుధవారం తాండూరు మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు టీఎల్ఎం మేళాను నిర్వహించారు. ఇందులో భాగంగా ఉపాధ్యాయులు తమ పాఠశాలలో విద్యార్థులకు సులభతరంగా భోదించేందకు ఏర్పాటు చేసుకున్న బోధన సామగ్రిని ప్రదర్శించారు. తాండూరు మండల విధ్యాధికారి వెంకటయ్యగౌడ్ పర్యవేక్షణలో మండల పరిధిలోని వివిద పాఠశాలల ఉపాధ్యాయులు తయారుచేసుకున్న బోధన అభ్యాసన సామాగ్రిని అద్భుతంగా ప్రదర్శించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్నతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు సదర్శించారు. ఉపాధ్యాయులు తయారుచేసిన అభ్యాసన సామాగ్రిని పరిశీలించారు. ఆయా పాఠశాలల ఉపాధ్యాయులతో టీఎల్ఎంతో విధ్యార్థులకు కనీస అభ్యాసన సామర్థ్యాలను ఏవిధంగా పెంచేందకు కృషి చేస్తున్నారనే విషయంపై అడిగి తెలిసుకున్నారు. ఉపాధ్యాయులు ప్రదర్శించిన విద్యార్థుల బోధన సామాగ్రి, బోధన పద్ధతిపై సంతృప్తి వ్యక్తం చేస్తూ ఉపాధ్యాయులను అభినందించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తుకు ప్రాథమిక విద్య ఎంతో ముఖ్యమని అన్నారు. విద్యార్థులను తీర్చి దిద్దేందుకు ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. విధ్యాధికారి వెంకటయ్య మాట్లాడుతూ.. విద్య నాణ్యతలో మార్పు తీసుకు వచ్చేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తొలిమెట్టు కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. ఇందులో భాగంగానే ఉపాధ్యాయులు టీఎల్ఎంల ప్రదర్శన ద్వార విద్యార్థులకు సులభతరంగా విద్యాబోధన చేసేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమం ద్వార విద్యార్థుల అభ్యాసన సామర్థ్యం మరింత మెరుగు పడేందకు అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి మృత్యుంజయ స్వామి, కాంప్లెంక్స్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్య, వైధ్యనాథ్, ఉపాధ్యాయ సంఘం నేతలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ నిధులు పక్కదారి పట్టించడం దుర్మార్గపు చర్య

-బిజెపి మండల అధ్యక్షుడు బందయ్య

చౌడపూర్ డిసెంబర్28,ప్రభాతవార్త :
కేంద్ర ప్రభుత్వం ఫైనాన్స్ కమిషన్ ద్వాఆర పంచాయతీలకు విడుదల చేసిన నిధులను,రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించి నిధులు దుర్వినియోగం చేయడం రాష్ట్ర ప్రభుత్వానికి సిగ్గుచేటు అని మండల బిజెపి అధ్యక్షుడు బందయ్య ధ్వజమెత్తారు.కేంద్ర ప్రభుత్వం నేరుగా సర్పంచ్‌లు,ఉప సర్పంచ్‌లకు బ్యాంక్ ఖాతాలు తీయించి నిధులు ఉపయోగించేలా చర్యలు చేపట్టగా,రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ సంతకాలతో పంచాయతీ అధికారుల వద్ద ఉంచారని రాష్ట్ర ప్రభుత్వ తీరుపై బిజెపి మండల అధ్యక్షుడు బందయ్య 15వ ఆర్థిక సంఘం ద్వారా 300 కోట్ల రూపాయల నిధులు జమ కాగానే సర్పంచ్,ఉప సర్పంచ్‌లకు సంబంధం లేకుండానే వారి డిజిటల్ సంతకాలతో రాష్ట్ర ప్రభుత్వం నిధులను స్వప్రయోజ నాలకు అనుగుణంగా పక్కదారి పట్టించారని ఆందోళన వ్యక్తం చేశారు.ఏ ప్రభు త్వంలో ఇలాంటివి జరగలేదని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తీరును మార్చుకొని ,కేంద్ర నుంచి వచ్చిన 300 కోట్ల నిధులను సర్పంచ్‌లు ఉప సర్పంచ్ ఖాతాలో జమ చేసి పంచాయతీల అభివృద్ధికి నిధులు ఉపయోగించాలని బందయ్య తెలిపారు.

కిడ్నీ రోగికి ఆర్థిక సాయం అందజేసిన వడ్ల నందు

వికారాబాద్, డిసెంబర్ 28, ప్రభాతవార్త:
గత కొంతకాలంగా కిడ్నీ వ్యాదితో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కిడ్నీ రోగికి టీఆర్ఎస్ యువ నాయకులు వడ్ల నందు బుధవారం ఆర్థిక సహాయం అందజేశారు. బంట్వారం మండలం సల్బత్తాపూర్ గ్రామానికి చెందిన రాజేందర్‌రెడ్డి కిడ్నీ సమస్యతో నగరంలోని ప్రీతి యూరాలజీ కిడ్నీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. వైద్యులు అన్ని పరీక్షలు చేసి కిడ్నీ మార్పిడి చేయాలని నిర్దారించారు. దానికిగాను రూ.8 లక్షలు ఖర్చు అవుతుందని బాధితుడు రాజేందర్‌రెడ్డి కుటుంబ సభ్యులకు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న వడ్ల నందు ఫౌండేషన్ చైర్మన్ టీఆర్ఎస్ యువ నాయకులు వడ్ల నందు ఆసుపత్రికి చేరుకుని, బాధితుడిని పరామర్శించారు. ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడి, రూ.2 లక్షలు ఆసుపత్రి ఫీజు తగ్గించడంతో పాటు తన వంతు ఆర్థిక సాయంగా రూ.1.50 లక్షలు అందజేశారు. దీంతో రాజేందర్‌రెడ్డి కుటుంబ సభ్యులు నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట మాలసోమారం సర్పంచ్ నర్సింహ్మారెడ్డి, నాయకులు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

కిడ్నీ మార్పిడి కి ఆర్థిక సాయం అందజేస్తున్న టీఆర్ఎస్ యువ నాయకులు వడ్ల నందు

అన్నిమతాలకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం

-ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

పాస్టర్లకు దుస్తులు పంపిణీ చేస్తున్న రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు,ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 28, ప్రభాతవార్త:
రాష్ట్రంలో అన్ని మతాలకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఉంటుందని రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు,ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కేంద్రంలోని వైష్ణవి గార్డెన్స్‌లో బుదవారం జరిగిన క్రైస్తవుల సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని చెప్పరు.ప్రతి క్రిస్మస్‌కు క్రైస్తవులకు బట్టలు పంపిణీ చేస్తున్న ఘనత రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసిఆర్‌దేనని అన్నారు. క్రైస్తవులకు మున్సిపాలిటీలో ప్రభుత్వం ఐదు ఏకరాల స్థలాన్ని కేటాయించిందని గుర్తు చేశారు.అనంతరం పాస్టర్లకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, నియోజకవర్గ బిఆర్ఎస్ యూవజన విభాగం అధ్యక్షుడు జెర్కోని రాజు, పాస్టర్లు చెరుకూరి రాజు,సుందర్,జైరాజు,కర్ణాకర్,కృస్టాపర్,రవి కుమార్, జయ కుమార్,నానునాయక్,అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం చేయడం ఎంతో సంతృప్తిగా ఉంది

-లయన్స్ క్లబ్ మెంబర్ లయన్ రమేష్ రాజు

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 28, ప్రభాతవార్త:
వృద్ధులకు అన్నదానం చేయడం ఎంతో సంతృప్తిగా ఉందని ఇబ్రహీంపట్నం లయన్స్ క్లబ్ మెంబర్ లయన్ కే.వి రమేష్ రాజు అన్నారు. బుదవవారం మండల కేంద్రంలోని మాత పిత్రుల సేవాసదన్‌లో వృద్ధాశ్రమంలో లయన్ కే.వి రమేష్‌రాజు తన పుట్టిన రోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా రమేష్‌రాజు మాట్లాడుతూ సమాజంలో అందరు సేవాభావంతో ఉండాలని తద్వార మానవత విలువలు పెరిగే అవకాశం ఉందన్నారు.అనంతరం వృద్ధులకు చీరలు అందజేశారు.కార్యక్రమంలో ఆశ్రమం నిర్వాహకులు భాస్కర్ రెడ్డి,మోయిజ్ పాష,కప్పరి చందు,ఇందిరాల రమేష్,వెంకట్‌రాంరెడ్డి,గౌస్ తదితరులు పాల్గొన్నారు.

దళితుల పట్ల అసభ్యంగా మాట్లాడితే నాలుక చీరేస్తాం

-జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మెన్‌పై దళిత ప్రతినిధుల ఆగ్రహం

పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేస్తున్న దళిత ప్రతినిధులు

పెద్దేముల్, డిసెంబరు 28, ప్రభాతవార్త:
దళితుల పట్ల అసభ్యంగా మాట్లాడితే నాలుక చీరేస్తామని పెద్దేముల్ బిఆర్ఎస్ పార్టీ గ్రామకమిటి అధ్యక్షుడు డివై ప్రసాద్, ప్రధానకార్యదర్శి మామిళ్ళ వెంకట్ హెచ్చరించారు. బుదవారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో డివై ప్రసాద్, మామిళ్ళ వెంకటయ్య, అంబెద్కర్ యువజన సంఘం ప్రదానకార్యదర్శి వెంకటయ్య, ఉపాధ్యాక్షులు శ్రీనివాస్, సభ్యులు అనిల్‌కుమార్, రమేష్, దస్టప్ప, సుదర్శన్ తదితరులు విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాలాల్ మండలం కోకట్ గ్రామంలో జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మెన్ మురళికిష్ణగౌడ్ దళిత జాతిని అవమానపరిచే విధంగా ఒక చాటలో తవుడు పోసి కేసిఆర్ కుక్కలను ఎగబెట్టాడని మాట్లాడిన తీరును వారు ఖండించారు. దళితులను కించపరిచే విధంగా మాట్లాడితే తరిమి తరిమి కొడతామని హెచ్చరించారు. దళితులను అవమాన పరిచే విధంగా మాట్లాడిన మురళికిష్ణగౌడ్‌పై చర్యలు తీసుకోవాలని ఎస్ఐ రవూఫ్‌కు పిర్యాదు చేశారు.

నేడు కొడంగల్‌లో టీఎల్ఎం మేళా

సమావేశంలో మాట్లాడుతున్న మండల విధ్యాధికారి.

కోడంగల్, డిసెంబరు 28, ప్రభాతవార్త :
బోధనాభ్యాసన ప్రక్రియను మేరుగు పర్చేందుకు నేడు కోడంగల్‌లో మండల స్థాయి బోధనాభ్యసన సామాగ్రి మేళా(టిఎల్ఎం)ను నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి కె.రాంరెడ్డి తెలిపారు. కోడంగల్‌లోని బాలికల జెడ్‌పిహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహిచనున్న టిఎల్ఎం మేళాకు మండలంలోని అన్ని ప్రాథమిక స్థాయి, ప్రాథమికోన్నత స్థాయి ఉపాధ్యాయులు ప్రతి పాఠశాల నుండి తెలుగు, ఇంగ్లీష్, గణితం, పరిసరాల విజ్ఞానం విషయాలకు సంబంధించి టిఎల్ఎం ప్రదర్శినలు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి మారుతి నారాయణ, మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మృతని కుటుంబానికి ఆర్థిక సహాయం

దోమ.డిసెంబర్ 28 ప్రభాతవార్త :
మండలపరిదిలోని మోత్కూర్ గ్రామములో గ్రామానికి చెందిన సలీం అనారోగ్యంతో మృతి చెందాడు.విషయం తెలుకున్న ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి చైర్మెన్ బుయ్యని మనోహర్‌రెడ్డి అందుబాటులోలేక పోవడంతో జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ యాదయ్యగౌడ్ వెళ్ళి కుటుంబసభ్యులను పరమార్శించారు.మనోహర్‌రెడ్డిద్వారా మృతుని అంత్యక్రియలకోసం కుటుంబసభ్యులకు 5000 వేలు నగదు అందజేశారు.ఈ కార్యక్రమములోమైనార్టీ నాయకులు గౌస్,జమీల్,అమీర్ తదితరులు పాల్గొన్నారు.ఇదేవిషయం తెలుసుకున్న వికారాబాద్ జిల్లాకాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు రాంమెహన్‌రెడ్డి తాను అందుబాటులో లేక పోవడంతో దోమ మండల కాంగ్రెస్‌పార్టీఅధ్యక్షులు విజయకు మార్‌రెడ్డి, సీనియర్ నాయకులు దోమరాంచంద్రారెడ్డి వెళ్ళి కుటుంబసభ్యులను పరమార్శించారు.సలీం అంత్యక్రియల కోసం కుటుంబ సభ్యులకు 5000 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.

సంతకాలతో బ్యాంకు లావాదేవిలు జరపాలి : మేనేజర్

సమావేశంలో సర్పంచ్ రాజిరెడ్డి,మేనేజర్

దోమ.డిసెంబర్ 28 ప్రభాతవార్త :
బ్యాంకు ఖాతాదారులు సంతకాలతోనే తావాదేవిలు జరుపుకోవాలని దోమ ఎస్‌బిఐ బ్యాంకు మెనేజర్ శ్రీనివాస్ తెలిపారు.బ్యాంకు బ్యాంకు లావాదేవిలపై ఆర్థిక అక్షరాస్యతపై అవగాహనసమావేశం నిర్వహించారు. ఈసందర్భముగ ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం డిజిటల్ లావాదేవిలు అందుబాటులోకి వచ్చినందున ఖాతాదారులు అక్షరాస్యులుగా ఉండాలని అన్నారు. ఖాతాదారులు బీమా చేయించుకోవాలని, సంవత్సరానికి500 చెల్లి